HHR17-1-8-TE

# యేసు యొక్క చివరి మాటలు: ప్రకటన గ్రంథము - కార్యక్రమం 8

**అనౌన్సర్a:...**క్రైస్తవుల్లో దాదాపు సగంమంది యేసు క్రీస్తు తమ జీవితకాలంలోనే తిరిగి వస్తాడని నమ్ముతున్నారు. ప్రకటన గ్రంథంలో యేసు, క్రైస్తవ సంఘానికి భవిష్యత్తును గురించి చెప్పిన మాటలు వ్రాయబడినాయి. శ్రమల కాలంలో భూమిపైన జరిగే భయంకర సంఘటనలను, అంత్యక్రీస్తుకు, పాపులకు కలుగాబోయే సంఘటనలను గురించి హెచ్చరిస్తున్నాడు. హర్మగిద్దోను యుద్ధంలోను, రెండవ రాకడలోను, వెయ్యేండ్ల పరిపాలన కాలంలోను, అంత్యతీర్పులోను ఏమౌతుందో చెబుతూ నిత్య భవిష్యత్తులో ప్రజల కేంజరుగుతుందో వివరించాడు. ఈ ధారావహికలో, ప్రకటన గ్రంథంలోని సందేశాన్ని అర్థం చేసుకోడానికి సహాయకరంగా, ప్రకటనలోని ఒక్కొక్క అధ్యాయాన్ని మనం లోతుగా పరిశీలించబోతున్నాము.

ఈ రోజు "హర్మగిద్దోను, రెండవ రాకడ, నిత్య భవిష్యత్తు, ప్రకటన 14-22" అనే అంశంపై మూడు భాగాల ధారావాహికను ప్రారంభించబోతున్నాము. మన అతిధులు డా. ఎడ్ హిండ్సన్, లిబర్టీ యూనివర్సిటీ యొక్క స్కూల్ ఆఫ్ రిలీజియన్స్ కు డీన్. మత విషయాలలో అనుభవమున్న ప్రోఫసర్. నలభైకి మించిన పుస్తకాల్ని వ్రాసాడు. డా. మార్క్ హిట్చ్ కాక్, డల్లాస్ థియోలాజికల్ సమినరీలో బైబిలు ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. బైబిలు ప్రవచనాల గురించి 30 పుస్తకాలను వ్రాసారు. ఫైత్ బైబిలు చర్చ్‌లో సీనియరు పాస్టరుగా ఉన్నారు. డా. రోన్ రోడేస్ కూడా డల్లాస్ సేమినరీలో ప్రొఫెసరుగా పనిచేస్తున్నారు. రేజనింగ్ ఫ్రం ద స్క్రిప్చర్స్ పరిచార్యలకు అధ్యక్షులుగా ఉన్నారు. ప్రవచనాలను గురించి 70 పుస్తకాలను వ్రాసారు. ఈ ప్రత్యేక జాన్ ఆంకర్ బర్గ్ షో లో మాతో యేకీభావించండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:...**మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. నా పేరు జాన్ ఆంకర్ బర్గ్ ఈ కార్యక్రమం చూస్తున్నందుకు వందనములు. మనం ప్రకటన గ్రంధాన్ని అధ్యయనం చేస్తున్నాం. హర్మగిద్దోను యుద్ధాన్ని గురించి చర్చించాం. ఇప్పుడు క్రీస్తు పరలోకంలో నుండి వచ్చాడు, రెండవ రాకడ రాబోతున్నది. తర్వాత చర్చించబోయే సంగతులు. ఆయనేం చేస్తాడు? ఆ తర్వాతేమౌతుంది? పరలోకంలో ఏంజరుగుతుంది? ఇవి అద్భుతమైన విషయాలు, చాలా, చాలా ఆసక్తికరం ముఖ్యంగా క్రైస్తవులకు ప్రోత్సాహంనిచ్చే అంశాలు. ఎడ్, ప్రారంభించండి. క్లుప్తంగా గతవారం చర్చించిన అంశాలను, ముగించిన అంశాన్ని గురించి చెప్పి, ఈవారం చర్చించబోతున్న అంశాలను చెప్పండి.

**డా. ఎడ్ హిండ్సన్:...**సరే, జాన్, ఏడు వరస తీర్పులైన ముద్రలు, బూరలు పాత్రల తీర్పులను గత కార్యక్రమములలో చర్చించాం తర్వాత ప్రకటన 19 వ అధ్యాయంలో అద్భుతమైన ముగింపు ఉన్నది. ఇది విశ్వాసులకు శుభవార్త. వారు పరలోకం వెళ్లారు. ప్రకటన పంతొమ్మిదవ అధ్యాయం నాలుగుసార్లు ప్రభువును స్తుతిస్తూ ప్రారంభమౌతున్నది. ప్రకటన 19:7. సర్వాధికారియగు ప్రభువును స్తుతించండి. గొర్రెపిల్ల వివాహ సమయము వచ్చినది. ఆయన భార్య తన్ను తాను సిద్ధ పరుచుకున్నది. క్రొత్త నిబంధన మొత్తంలో, క్రీస్తు వధువనగా, క్రొత్త నిబంధన సంఘమని, తిరిగి జన్మించిన విశ్వాసులని చెప్పబడింది. ఆమెకు ప్రకాశములు, నిర్మలములైన సన్నపు నార బట్టలివ్వబడెను. అవి పరిశుద్ధుల నీతి క్రియలు" ప్రకటనలో రక్షణను తెల్లని వస్త్రం సూచిస్తున్నది. అతడు నాతో "గొర్రెపిల్ల పెండ్లి విందునకు పిలువబడిన వారు ధన్యులని వ్రాయుము".

కనుక క్రీస్తు వధువు సంఘం పరలోకంలో ఉండడాన్ని బట్టి సంఘం ఇప్పటికేపైకెత్తబడినదని మనం తెలుసుకోవాలి. శ్రమలకాలంలో ఈ తీర్పులన్నీ లోకంలో జరుగుతున్నప్పుడు వధువు పరలోకంలో ప్రభువుతోటి ఉన్నది. ఆమె యేసు క్రీస్తు న్యాయ తీర్పు సింహాసనం వద్ద ఉన్నదేమో. అక్కడ ఆమెకు

నిర్మలమైన తెల్లని నారబట్టలివ్వబడతాయి. తెల్లని దుస్తులతో పెండ్లికి సిద్ధమౌతుంది. పెండ్లి పరలోకంలో జరుగుతుంది.

వివాహం జరిగేందుకు సంఘం, పరలోకానికి చేరాలి ఎందుకంటే పదకొండవ అధ్యాయం సంఘం తెరువబడియుండుట చూచితిని. తెల్లటి గుఱ్ఱం కనబడినదంటున్నది. దాని రౌతునమ్మకమైన వాడు సత్యవంతుడు. మొనగాడు కాదు, ఆయన యేసు ప్రభువే. మొదటి అధ్యాయంలో ఎలా అగ్ని జ్వాలల నేత్రాలతో వస్తున్నాడో. ఆయనకేగాని మరెవ్వరికీ తెలియని నామం కలవాడు. పరలోకపు సేనలు తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱములెక్కి ఆయనను వెంబడించు చున్నారు. వారికి ఆ బట్టలు వివాహసమయంలో ఇవ్వబడినవి.

కనుక, ఇది దేవుని సంఘం, పరలోకానికి క్రీస్తు మహిమ సింహాసనానికి ఎత్తబడింది. తర్వాత ఆయన తన నోట ఖడ్గంతో తిరిగివచ్చి, క్రీస్తు విరోధిసైన్యానంతటిని చంపివేస్తాడు. రాజులకు రాజు అనే పేరు ఆయనకు ఇవ్వబడింది. గ్రంధం ఈ విధంగా ముగుస్తున్నది. మనము ఎదురుచూస్తున్న నిరీక్షణ సందేశం ఇదే. యేసు తిరిగి వచ్చినపుడు మనం ఆయనతో కలసివస్తాం.

**ఆంకర్ బర్గ్:...**ఔను, రోన్, సంఘం పైకెత్తబడడమనేది, మనం చర్చించుకున్న విధంగా, తప్పక జరుగుతుందని బైబిలు చెబుతున్నది. అది ఏ క్షణంలోనైనా జరగొచ్చు. సరే. తర్వాత పదినిమిషాల్లో అది జరుగుతుందనుకోండి. ఇక్కడ కూర్చున్న మనం కనురెప్పపాటున పైకెత్తబడి పరలోకంలో ఉంటాం. ఔను. రెండు సంగతులు మనకు తెలుసునని ఎడ్ చెప్పాడు. మొదటిది. శ్రమలకాలం ఏడు సంవత్సరాలు. కనుక ఇదంతా జరిగేందుకు ఏడేళ్లవుతుంది. ఐతే బీమా సింహాసనమనేది క్రీస్తు న్యాయ పీఠం గురించి చెప్పమని అడుగుతున్నారేమో.

**డా. రోస్ రోడేస్:...**ఇది నిజంగా చాలా ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే నేడు లోకంలో అనేకులు వివిధ రకాల తీర్పులనన్నిటిని ఒకే తీర్పుగా కలిపివేస్తున్నారు. ధవళ సింహాసనం పైనుండి దేవుడు మృతులకు తీర్పు తీరుస్తున్నాడు. ఇశ్రాయేలుకు తీర్పు, యెహెజ్కేలు 20; సమస్త జనులకు తీర్పు, మత్తయి 25:31-46; సాతానుకు ఆరేడు తీర్పులివ్వబడుతున్నాయి. ఇక్కడ అనేక తీర్పులున్నాయి. క్రైస్తవులు ఏ విషయంలో పరీక్షించబడతారు?

దీని నేపధ్యాన్ని త్వరగా వివరించబోతున్నాను. పాపులకు రకరకాల స్థాయిలలో శిక్ష విధించబడుతుందని మునుపే చెప్పుకున్నాం. ఎందుకంటే ప్రభువును విశ్వసించిన వారిలో వివిధ పరిమాణాలలో పాపముంటుందని దేవునికి తెలుసు. అదేవిధంగా వివిధ పరిమాణాలలో విశ్వాసులు యేసు క్రీస్తును విశ్వసిస్తుంటారు. కొందరు క్రైస్తవులు ఇహలోక సంబంధులు. మరికొందరు క్రీస్తును పూర్తిగా నమ్మి జీవిస్తుంటారు. యేసు పరిపూర్ణుడైన న్యాయ మూర్తి. ఆయన పరిపూర్ణుడైన న్యాయమూర్తి గనుక విశ్వాసులకు దీవెనలివ్వబోతున్నాడు.

లేఖనంలో చెప్పబడిన బహుమానాలన్నీ కిరీటాలకు సంబంధించినవి. నీతి కిరీటం మహిమ కిరీటం జీవ కిరీటంలాంటి రకరకాల కిరీటాలు. ఇవన్నీ యేసు క్రీస్తు ఇవ్వబోయే బహుమానాలకు ప్రతి నిధులు. ఐతే, ఇవన్నీ మన ఘనతకోసం కాదు. మనమందరం మన కిరీటాలను పరలోకంలో యేసు క్రీస్తు సిమాహాసనం ముందు ఉంచుతామని ప్రకటన గ్రంధం నాలుగవ అధ్యాయం చెబుతున్నది. కనుక, పరలోకంలో, సృష్టికర్తను స్తుతించే అవకాశం ఈ బహుమానాలు వలన అధికమౌతుంది. ఇలా ఆలోచించడం అద్భుతవిధానమనిపిస్తున్నది.

మరొక విషయం, జాన్ మనం రక్షణలో నిలిచి ఉండడానికి తీర్పుకు ఎలాంటి సంబంధం లేదు. అడగబడుతున్న ప్రశ్న ఇది కాదు. మనం క్రీస్తు ఎదుట నిలబడతాం, ఆయన మన జీవితాల్ని పరిశీలిస్తాడు.

జీవితాన్నే కాదు. మీ మీ హృదయాన్ని, మీ మనసులోని ఆలోచనల్ని పరిశీలిస్తాడు. ఆయన దివ్య దృష్టితో సమస్తాన్ని చూస్తుంటాడు.

**ఆంకర్ బర్గ్:...**ఔను, మార్కు. ప్రభువు ఎంతో మంచివాడు. అందరికీ ఎంతో కొంత దొరుకుతుంది.

**డా. మార్క్ హిట్చ్ కాక్:...**అది నిజమే. మనుష్యులు హృదయాలోచనలు దేవుని ఎదుట బయలుపరచబడునని మొదటి కొరింథీ నాలుగవ అధ్యాయం తెలుపుతున్నది. ఈ బలమైన అంశాన్ని మనం లోతుగా ఆలోచించాలి. మనం చేసే పనికాదు కానీ ఆ పనికి సంబంధించిన ప్రేరేపణను గురించి ఆలోచించాలి. ఐతే, తర్వాత ప్రతిదానిని దేవుని వలన తగిన మెప్పు కలుగునన్నాడు. ప్రతివాడు అనే ఏకవచనం కనుక, దేవునికి ప్రతివిశ్వాసిలో ఏదో మంచి గుణం కనిపిస్తుంది. న్యాయ సింహాసనం ఎదుటనుండి కొందరు వట్టి చేతులతో వెళ్తారని నేను మునుపు తలుస్తుండేవాడిని, దీన్ని గురించి పలువురు పద్యాలనుకూడా వ్రాసారు. ఐతే, ప్రతివానికిని తగిన మెప్పు దేవుని వలన కలుగుననే ప్రసంగాన్ని ఒకసారి విన్నాను. దాన్ని గురించి ఆలోచించండి - మనం దేవుని ముందు నిల్చుంటాం ఆయన సమస్తాన్ని సృష్టించినవాడు. నక్షత్రాలను నడిపేవాడు. నన్ను మెచ్చుకునేందుకు తగిన అంశం దేవునికి తప్పక లభిస్తుంది. ఇది బైబిల్లో లేకుంటే దీన్ని నమ్మేవాణ్ణికాను. ఐతే ప్రతి విశ్వాసిని మెచ్చుకునేందుకు ఏదో ఒక అంశం దేవునికి కనిపిస్తుంది. ఈ మాటతో ప్రోత్సహించబడి మనం ప్రభువుకొరకు జీవించడం ప్రారంభించాలి.

**ఆంకర్ బర్గ్:...**ఔను. అంతేకాక, ఆ తీర్పుకు ఫలితంగా మనకు నారబట్టలివ్వబడతాయి. వేరుగా చెబితే, మానక్రియలను బట్టి తీర్పు తీర్చబడిన తరువాత ఇక్కడే దుస్తులులభిస్తాయి. కనుక, గొర్రెపిల్ల పెండ్లివిందుకు పిలువబడిన వారికి సన్నపు నార దుస్తులు ఇవ్వబడతాయి. ఇతరులకు కూడా ఏదో కొంత లభిస్తుంది. అది కొంచం తక్కువగా ఉండవచ్చు. ఔనా? ఐతే గొర్రెపిల్ల పెండ్లి విందులో ప్రతివానికి ఏదో కొంత లభిస్తుంది.

**హిట్చ్ కాక్:...**ఔను నిజమే. వాస్తవానికి, ఒక యువతికి వివాహం జరగబోతున్నప్పుడు ఆమె వీటిని గురించే ఆలోచిస్తుంది. ప్రణాళికలు, రొట్టెలు, దుస్తులు, ఇలాంటి అంశాల్నే ఆలోచిస్తుంటారు. ఎలాంటి దుస్తులు ధరించాలి? ఈ విధమైన ఆలోచనలు. ఐతే గొర్రెపిల్ల యేసు క్రీస్తును వివాహమాడబోతున్న విశ్వాసుల్లో అనేకులు ఈ రోజుల్లో దాన్ని గురించే ఆలోచించకుండా ఉండటం ఆశ్చర్యకరం.

మనం క్రీస్తుకు ప్రధానం చేయబడినామని పౌలు రెండవ కొరింథీ పత్రికలో చెప్పాడు. కనుక మన మిప్పుడు ప్రధానం చేయబడి ఉన్నాం నిజమే. మనకు ఒకరితో ప్రధానం చేయబడితే, వారిపైకి మన ప్రేమ మరింత అధికమవ్వాలి. వారిని గురించి మరింతగా తెలుసుకుంటాం. వారితో మరింత సన్నిహిత సంబంధం ఏర్పడుతుంది అంతేకాక, విశ్వాసంగా ఉండాలి.

మనం ప్రధానం చేయబడిన కాలంలో ఉన్నాం. ఐతే ఒక రోజున పరమునకెత్తబడిన తర్వాత దీవెనలను పొంది, క్రీస్తుకు వధువుగా వివాహం చేయబడతాం. ఆయన వద్దకు తీసుకుని రాబడి నిత్యకాలం కలిసి ఉండబోతున్నాం. ఆ రోజున మనం ధరించే వస్త్రం మనం చేసిన క్రియలనబడే వస్త్రం, కనుక అందరం దాన్ని గురించి ఆలోచించుకుని ప్రశ్నించుకోవాలి. "నేను ఎక్కడ ఉంటాను? నేనేం చేస్తుంటాను? క్రీస్తు ఎదుట నిల్చున్నప్పుడు ఎలా ఉంటుంది?" అని ప్రశ్నించుకోవాలి.

**ఆంకర్ బర్గ్:...**ఔను. ఏడు సంఘాల మధ్య యేసు క్రీస్తు నిల్చుని ఒక్కొక్క సంఘాన్ని చూస్తుండగా ఆయనకు వారి క్రియలు వారి హృదయాలోచనలు బాహాటంగా తెలుస్తుంది. ఔనా? చర్చిలో ఆయన మనల్ని చూస్తున్నాడు. మన ఆరాధనను పరిశీలించుకోవాలి. నిజంగా ఆరాధిస్తున్నామా? లేక నామకార్థ క్రైస్తవులముగా చర్చికి వచ్చి కూర్చుని వెళ్తున్నామా? నిజంగా ప్రభువును సేవిస్తున్నామా? నిజంగా బైబిలు వాక్య బోధను విని తర్వాత వారమంతా ఆ బోధ ప్రకారం జీవితాల్ని గడుపుతున్నామా? ఇలాంటి సంగతుల్నే

మన మిక్కడ మాట్లాడుకుంటున్నాం. ప్రభువును ఎలా సేవించాలి? ఆయనకు మన హృదయం తెలుసు. మీరింకేమైనా చెప్తారా. రోన్?

**రోడేస్:...**ఈ సిద్ధాంతం మన మనస్సులో అధిక భయాన్ని కలిగించకూడదని నేను తలుస్తున్నాను ఇది దేవునిపట్ల మన నమ్మకాన్ని పెంచాలి. మన రక్షణ కొరకు ఆయన చేసిన పనిని బట్టి ఆయనను తృప్తిపరిచేందుకు కృషి చేసేలా చెయ్యాలి.

**ఆంకర్ బర్గ్:...**ఔను. మీరు చేసిన మంచి పనులకు చెడ్డ పనులకు కూడా తీర్పు తీర్చబడుతుందని అపొస్తలుడైన పౌలు చెప్పాడు. మనం రక్షణ పొందినపుడు ప్రభువు పైనుండి మనవైపు చూసి నీ జీవితం మొత్తం ప్రణాళిక వేయబడిందని చెబుతున్నాడనుకుంటాను. అన్ని విషయాల్లో ఆయన్ను అనుసరిస్తే మీకు సమస్త దీవెనలు లభిస్తాయి. ఐతే కొన్ని విషయాల్లో అనుసరించకుంటే, ఇది లభించదు, ఇది లభించదు, ఇది లభించదు. అది లభించదు కనుక మార్క్ మనం క్రీస్తు న్యాయ సింహాసనం ముందు నిల్చున్నపుడు, ప్రభువును మన స్ఫూర్తిగా ఆరాధించి ఉంటె లభించాల్సిన కొన్ని దీవెనల్ని పోగొట్టుకోవలసివస్తుంది.

**హిట్చ్ కాక్:...**ఔను. నిజమే దేవుడు మనకు మరొకరకం దీవెన నిస్తాడు ప్రతి వానికి తగిన మెప్పు దేవుని వలన కలుగునని వాక్యమన్నది. కనుక దేవుడు మనల్ని అక్కడ మెచ్చుకుంటాడు. అంతేకాక, అనేక రకాల కిరీటాలను మనం అందుకుంటాం, ఆ కిరీటాలను మనం క్రీస్తు పాదాల వద్ద ఉంచుతాం పదవి దొరుకుతుంది. రాబోయే, వెయ్యి సంవత్సరాల రాజ్యంలో, కొందరు ఐదు నాగరాల్ని కొందరు పది నాగరాల్ని ఏలుతారు. కనుక ఈ లోకంలో మన విశ్వాస జీవితాన్ని బట్టి మనకు వివిధరకాల అధికార స్థానాలు లభిస్తాయి. కనుక నేటి మన జీవితం, పరలోకంలో నిత్యత్వంలో మనం ఎలాంటి వ్యక్తిగా, ఎంత ఉన్నత స్థానంలో ఉంటామనే దాన్ని నిర్ణయిస్తుంది. కనుక ఇది ఇక్కడి మన జీవితాలకొక అర్థాన్నిస్తున్నది. క్రీస్తును ఇక్కడ సేవించడం ఎంతో ఆనందం. తద్వారా నిత్యకాలం ఆయన్ను సేవించగలం.

**ఆంకర్ బర్గ్:...**ఔను. ప్రతివానికి దేవుని వలన మెప్పు కలుగుతుందనడం అద్భుతం.

**హిట్చ్ కాక్:...**ఇదే కృప

**ఆంకర్ బర్గ్:...**యేసు విజయం సాదించిన చోటికి వచ్చాం. ఈ లోకం ఆయనదే. ఆయన తర్వాతేం చేస్తాడు?

**ఎడ్ హిండ్సన్:...**ఇరవైయ్యవ అధ్యాయం, అతడు ఆది సర్పమును, అనగా అపవాదియు, సాతానును అను ఘట సర్పాన్ని వెయ్యేండ్లు బంధించాడని చెబుతున్నది. కనుక, క్రీస్తు రెండవ రాకడలో, క్రీస్తు హార్మగిద్దోను యుద్ధంలో విజయం సాదిస్తాడని చదివాం. క్రూరమృగం, అబద్ధ ప్రవక్తలు అగ్ని గుండంలో వేయబడతారు. అక్కడ వారు వెయ్యేండ్లు ఉండాలి సాతాను వెయ్యేండ్లు బంధించబడి ఉండాలి. వెయ్యేండ్లు ముగిసేదాకా అతడు ప్రజల్ని మోసగించకుండా దేవుడు అతడిని బాధించి అగాధంలో పడవేశాడు.

తర్వాత, ఆ వెయ్యేండ్లు క్రీస్తుతో కలిసి పరిపాలించే వారిని గురించి యోహాను తన పుస్తకంలో రాశాడు. కనుక క్రీస్తు సన్నిధిలో భూమి పునర్నిర్మించబడిందని మనం తలంచాలి. సమాధానం, ఐశ్వర్యాలతో నిండిన వెయ్యేండ్ల పాలన ఉన్నది. యుద్ధమిక ఉండదు. సాతానిక ప్రజల్ని మోసగించలేడు. వెయ్యేండ్లు ఆశీర్వదాల కాలం మీ ముందున్నది.

సాతాను సిలువ శక్తితో బాధించబడినాడు. ప్రకటన 20 నెరవేరింది. అని కొందరు చెబుతున్నారు లేదు. సాతాను సజీవంగా తిరుగుతున్నాడు. సాతాను గర్జించు సంహామువలె ఎవరిని మ్రింగుదునా అని తిరుగుతున్నాడు. అతడు వాయుమండల సంబంధమైన అధిపతియని, పౌలు, ఎఫెస్సీ పత్రికలలో రాశాడు. ప్రకటన 20 లో చెప్పబడినట్లుగా సాతాను ఇంకను బంధించబడలేదు. అప్పుడు దేవుడతన్ని ప్రజలను మోసగించకుండా అగాధంలో పడవేస్తాడు. ప్రజలకు దొరకనైయున్న భాగ్యాన్ని అర్థం చేసుకునే అవకాశాన్ని దేవుడు కలిగిస్తాడు అది పరలోకం కాదు గాని భూమిపైన పరలోకం వంటిది.

**ఆంకర్ బర్గ్:...**వెయ్యేండ్ల పాలన గురించి ప్రజల అనుభవాల్ని గురించి మరింతగా చర్చించక ముందు. సాతాను అగ్ని గుండంలో పడవేయబడడాన్ని గురించి చెబుతాను. ప్రకటన 2010. వారిని మోసగించిన అపవాది అగ్ని గంధకముల గుండములో వేయబడెను. అచ్చట క్రూరమృగం అబద్ధ ప్రవక్తయు ఉన్నారు. వారు యుగయుగములు బాధింపబడుదురు.

ఇప్పుడిక మహా ధవళ సింహాసన తీర్పు, చివరిగా సాతాను మరల పైకి రాలేని అగ్ని గుండంలో వేయబడ్డాడు. ఐతే, తర్వాత మరొక మాట ఉన్నది. దేవుని యెదుటను, గొర్రెపిల్ల ఎదుటను అగ్ని గంధకములచేత వాడు బాధింపబడును. వారి బాధ సంబంధమైన పొగ యుగయుగములు లేచును. క్రూరమృగానికి నమస్కరించువారును దాని ముద్ర వేయించుకొను వారును నెమ్మదిలేనివారై యుందురు.

మార్క్, సాతానుతో అతని దూతలు అగ్నిగుండములో వేయబడగా, వారి పొగ యుగయుగములు లేచును. వారి శిక్ష అంతం లేకుండా సాగుతుంది. క్రూరమృగపు ముద్ర వేయించుకొనిన వారు, లేక ఈ కాలంలో క్రీస్తును తిరస్కరించిన వారికి ఇదే శిక్ష. ఐతే నేడు క్రైస్తవ ప్రపంచంలో ప్రజలు చనిపోయిన తర్వాత రెండు రకాలైన సంగతులు జరుగుతాయంటున్నారు. ఎందుకంటే నిత్య శిక్ష సిద్ధాంతం ప్రజలకు నచ్చడం లేదు. కనుక దాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నాశన సిద్ధాంతానికి రెండు నిర్వచనాలున్నాయి. వాటిని వివరించండి.

**హిట్చ్ కాక్:...**ఔను. రెండు సిద్ధాంతాలేమిటంటే మొదటిది నాశన సిద్ధాంతం. అదేమిటంటే అందరూ అమరులే గాని అవిశ్వాసులు. కనుక అవిశ్వాసులు చనిపోయినపుడు వారు క్రీస్తును నమ్మరు గనుక వెంటనే నాశనమైపోతారు. వారిక ఉండరు. ఐతే అది అబద్ధమని మనకు తెలుసు. రకరకాల పరిమాణాలలో శిక్షపడుతుంది. నాశనంలో పరిమాణాలుండవు. మనం నాశనమైపోతాం, లేదా నాశనం కాము.

కొందరు నిబంధన సహిత అమరత్వమున్నది అంటున్నారు. అందరికీ మరణ ముంది గాని విశ్వాసులు మరణంలో అమరలవుతారనే సిద్ధాంతం. అగ్ని గుండంలో వేయబడిన కొంతకాలం తర్వాత, అవిశ్వాసులు

ఇంకా కొంత కాలం జీవిస్తారని, ఆ తర్వాత నశించిపోయి, ఉనికిలో ఉండరనే సిద్ధాంతం. వారి అమరత్వం నిబంధన సహితం. ఐతే అగ్ని గుండపు శిక్ష నిరంతరముంటుందని బైబిలు చెబుతున్నది. ఇది నిత్యకాలముంటుందన్నందున, ఈ శిక్ష అంతమౌతుందనే మాటకు వ్యతిరేకంగా ఉన్నది.

ఇది అద్భుతం. రెండవ రాకడలో క్రూరమృగం అబద్ధ ప్రవక్తలు అగ్నిగుండంలో వేయబడతారనే వాక్యం. తర్వాత సాతాను తన దూతలతో వెయ్యేండ్ల తర్వాత గుండంలో వేయబడినపుడు వారిద్దరూ ఇంకా గుండములోనే ఉన్నారు. కనుక వెయ్యేండ్ల కాలం వారిద్దరూ అక్కడే ఉన్నారు. వారు అక్కడ నశించిపోలేదు. వారింకా అక్కడే ఉన్నారు.

**రోడేస్:...**నాశన సిద్ధాంతంలో ప్రజలు శిక్షనుండి తప్పించుకుంటారనే సూచన ఉన్నది. ఈ విధంగా తప్పించుకునే వీలుకలిగించే శిక్ష, శిక్ష కానేకాదు. ఐనను ఇది నిత్య శిక్షయని చెప్పబడింది. అంతే కాక, పాపుల శిక్షకు, నీతి మంతుల రక్షణకు, నిత్యకాలమనే అదే మాట వాడబడటం కొంచం విచిత్రంగానే ఉన్నది.

**ఆంకర్ బర్గ్:...**ఔను. నీతి మంతులకు నిత్యజీవము లభిస్తుంది. పాపులకు కూడా అదే మాట వాడబడింది. వారికి నిత్యకాలం శిక్ష విధించబడుతుంది.

దీన్ని వెయ్యేండ్ల పాలనకు అన్వయించి చూద్దాం. మొదటిగా, మానవ శరీరాలతో ఈ లోకంలో ఉన్న విశ్వాసులు శ్రమలకాలం చివరి వరకు ఉండిపోగలుగుతారు. సరే? రక్షణ పొందిన యూదా విశ్వాసులు కూడా దీనిలో ఒక భాగం. ఇంకా, ప్రపంచ వ్యాప్తంగా పలువురు క్రైస్తవులు ఇలా దేవుని రాజ్యంలోకి వస్తారేమో. వీరు రేవుని రాజ్యంలోకి వెయ్యేండ్ల రాజ్యంలోకి ఆయనతో కూడా వస్తుంది. కనుక క్రీస్తు వధువుకు మారిన శరీరాలు, నిత్య శరీరాలు, నశించిన శరీరాలు, మానవ శరీరాలు కావు. వీరు కూడా గుంపులో ఒక భాగం ఇదంతా ఎలా జరుగుతుంది?

**ఎడ్ హిండ్సన్:...**జాన్, ప్రకటన, ఇరవైయ్యవ అధ్యాయంలో నాలుగవ వచనం చెబుతున్నది, "సింహాసనాల్ని చూచితిని, వాటిపై కూర్చున్న వారికి వివరించే అధికారం ఇవ్వబడెను". వెయ్యేండ్ల పాలనలో విశ్వాసులు ప్రజలకు తీర్పు తీరుస్తారని యేసు చెప్పాడు. వీరు బ్రతికిన వారు. క్రీస్తుతో వెయ్యేండ్లు రాజ్యం చేసిరి. రెండు సంగతులు జరుగుతున్నాయి. సంఘంపైకెత్తబడగా మహిమ శరీరాలతో విశ్వాసులు పైకిలేస్తారు. వారే క్రీస్తుతో తిరిగి వచ్చి పరిపాలిస్తారు. శ్రమలకాలంలో తప్పించుకున్న విశ్వాసులు సహజ శరీరాలతో ఈ కాలమంతా ప్రభువును సేవిస్తూ ఉంటారని ప్రకటన 7 వ అధ్యాయం చెబుతున్నది. ఆ వెయ్యి సంవత్సరాల కాలంలో, వీరికి బిడ్డలు, కుటుంబాలు కూడా ఉంటాయని నేననుకుంటున్నాను. ఎందుకంటే ప్రకటన గంధంలో విభ్రాంతికరమైన సంగతేమిటంటే, సాతాను విడిపించబడి జనములను మోసగిస్తుంటాడు. పైకెత్తబడిన సంఘాన్ని కాదు. విశ్వాసులుగా వెయ్యేండ్ల పాలనలోకి వచ్చిన వారిని. వీరిలో కొందరు వెయ్యేండ్ల పాలన చివరిలో తిరుగబడతారు.

**ఆంకర్ బర్గ్:...**దీనిలో దేవుని సంకల్పమేమిటి?

**ఎడ్ హిండ్సన్:...**మనుష్యుల హృదయాలను పరీక్షించడం. హృదయాల్లోని మోసాన్ని చూపించడమనుకుంటాను. అంతేకాక దేవుని కృపను, మనుష్యులు జీవించేందుకు వారికొక మంచి స్థలాన్నిచ్చాడని తెలియచేయడమనుకుంటున్నాను. ఐతే మంచి స్థలం మనల్ని రక్షించదు. అది మనల్ని మార్చదు. ఎవుని అద్భుతాల్ని చూడడం వలన మనం మారము. పలువురు యేసు చేసిన అద్భుతాల్ని చూశారుగాని. నమ్మలేదు. దైవాత్మ మనల్ని మార్చాలి. విమోచించాలి. ఆయనే మనల్ని మార్చి రక్షించాలి. ఆయన తన శక్తితో మన అంతరాత్మను మార్చాలి. వెయ్యిసంవత్సరాల పాలన సందేశం అదేననుకుంటున్నాను. నిజంగానే లోకంలో ఉన్న ఇశ్రాయేలుకివ్వబడిన వాగ్దానాలు నెరవేరతాయి. ఐతే ఈ రాజ్యం మానవుల రాజ్యమే గనుక, యేసు చివరిలో రాజ్యాన్ని దేవునికి నిత్యత్వంలో అప్పగించినపుడు ఇది

కూడా అంతమైపోతుంది. మనం అప్పుడు నిత్య రాజ్యంతో కలిసిపోతామని ప్రకటన గ్రంథం చివరి అధ్యాయాలు చెబుతున్నాయి.

**ఆంకర్ బర్గ్:...**ఎడ్, పలువురికి ఈ సంగతి తెలియదు. వారు యేసును ఎక్కువగా ప్రట్టించుకోలేదు ఔనా? దేవుడు వారితో ఈ కార్యక్రమం మూలంగా మాట్లాడాడు. నిత్యనరకానికి వెళ్లాల్సిన పనిలేదు. వెయ్యేండ్ల రాజ్యంలో ఉండాలని వారు ఆశిస్తున్నారు. నిత్యభవిష్యత్తులో క్రొత్త ఆకాశం, క్రొత్త భూమిలో ఉండాలనే కోరిక. దీన్ని గురించి వచ్చేవారం చర్చిద్దాం. ఈ పనిని చేయకపోతే, చేయడమెలాగో తెలియకుంటే క్రీస్తుతో సంబంధంలోకి ఎలా వస్తారు? వారికి సలహా చెప్పండి.

**ఎడ్ హిండ్సన్:...**రాజును ఆహ్వానించాలి. ఇలాగే చెయ్యాలి. ఏదో ఇచ్చేందుకు, చేసేందుకు ఏదో ఒక చర్చిలో చేరాల్సిన పనిలేదు. విశ్వాసంతో దేవుని కృపకు స్పందించాలి తాను దేవుడనని, సమస్తాన్ని చేయగలనని యేసు చెప్పిన మాటను నమ్ముతున్నాను. నా పాపాల కొరకు మరణించాడు, నీకోసం మృతులలోంచి చేశాడు. నిత్య జీవాన్నివ్వడానికి సిద్ధంగా ఉన్నాడు. విశ్వాసంతో దాన్ని అందుకుంటాను. హృదయాన్ని, జీవితాన్ని, ఆత్మను, ఆయనకే సమర్పిస్తున్నాను. నేను ఆయనను ఆయన సిలువపై చేసిన పనిని నమ్ముతున్నాను. యేసు సిలువపైన సమాప్తమైనదని చెప్పి వెలను చెల్లించాడు. పూర్తి విలువ చెల్లించాడు. ఆ సంగతిని నేను విశ్వసించి ఆయనను నమ్మి, నిత్య జీవాన్ని అందుకుంటాను. అని చెప్పగలగాలి.

**ఆంకర్ బర్గ్:...**సరే, ప్రజలారా! మనల్ని తండ్రి ముందు పవిత్రులనుగా నిలిపేందుకు. యేసు క్రీస్తు సిలువ శిక్షను అనుభవించాడు. మన పాపాలకు పరిహారం చెల్లించాడు. దాన్ని మనకు బహుమతిగా ఇస్తున్నాడు. నిత్యజీవమనే ఆ వరం యేసు క్రీస్తు ప్రభువు ద్వారా లభిస్తుంది. మీరు ఆయన వద్దకు వస్తే బైబిలులో మీ కొరకు ఇవ్వబడతాయన్న వాగ్ధానాలన్నీ మా జీవితాలలో తప్పకుండా నెరవేరతాయి. ఆయన మనసు మార్చుకోడు. మీరు జీవితంలోనే ఆయనను అనుభవించగలరు.

సరే వచ్చే వారం, వెయ్యేండ్ల పాలన తర్వాత ఏమౌతుందో చర్చించబోతున్నాం. పలువురు ఈ సంగతులను ఎన్నడూ వినలేదు. నిత్యభవిష్యత్తులో ఏంజరుగుతుంది? నూతన యెరూషలేమును గురించిన సంగతేమిటి? భూమి పునర్నిర్మించబడటం, క్రొత్త ఆకాశం, క్రొత్త భూమి అనగా ఏమిటి? దీనంత అర్థమేమిటి? అద్భుతమైన ఈ అంశాల్ని తప్పక చూడండి.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకోండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ **8977**

చట్టనూగా, **TN 37414** అమెరికా.

మా వెబ్ సైట్: **JAshow.org**